మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 30 డిసెంబరు 2023 పేజీలు 8

అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చు చేసిన అకౌంట్స్ వివరాలు, రసీదులకు..

# లెక్కలు బరాబర్ ఉండాలి

- వివరాలను సమర్పించాల్సిన పూర్తి బాధ్యత అభ్యర్థులదే
- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్
- వివరాలను సమర్పించని అభ్యర్థులు మూడు సంవత్సరాల పాటు పోటీకి అనర్హులవుతారు
- వివరాలను ఎన్నికల వెబ్సైట్లో విధిగా సమర్పించి అందజేయాలి
- ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ్ చౌదరి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలల్లో ఖర్చు చేసిన అకౌంట్స్ సమగ్ర వివరాలను భారత ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో పొందుపరిచి, హార్డ్ కాపీలను విధిగా సమర్పించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ భేరా రామ చౌదరి లు సూచించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశమందిరంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, అభ్యర్థుల వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి తో కలిసి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ శుక్రవారం ఎన్నికల్లో ఖర్చు చేసిన తుది అకౌంట్స్ వివరాల సమర్పణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను భారత ఎన్నికల కమిషన్ నిబంధనలను 1951 సంవత్సరం ఎన్నికల సెక్షన్ 77 ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను సమర్పించాల్సిన పూర్తి బాధ్యత పోటీ చేసిన అభ్యర్థుల పైనే ఉంటుందని తెలిపారు. ఎన్నికల సెక్షన్ 78 ప్రకారం ఎన్నికల సమగ్ర వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి, ఎన్నికల కమిషన్కు సమర్పించాల్సిన బాధ్యత కూడా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులపైనే ఉంటుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల ఖర్చులను ఫలితాలు వెలువడిన నిర్ణీత 30 రోజుల వ్యవధిలో సమర్పించని ఎడల 3 సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనార్హులవుతారని అభ్యర్థులు గెలుపొందినప్పటికీ అనర్హత వేటు పడుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరికీ ఎన్నికల వెబ్సైట్లో నమోదుకు సహకరిస్తుందని,

మిగతా 2లో

# రాజీయే రాజమార్గం

## - జిల్లా జడ్జి లీగల్ సర్వీస్ అథారిటీ జిల్లా అధ్యక్షులు బి. పాపిరెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాజీయే రాజమార్గమని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మరియు లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా అధ్యక్ష్యులు బి.పాపిరెడ్డి అన్నారు. ఈ నెల 30న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఆయన జిల్లా కోర్టులోని తన చాంబర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజీ వల్ల ఎన్నో కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు ఈ నెల 30న జాతీయ మెగాలోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కోర్టులో 7 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మెగాలోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్రాంచ్ మేనేజర్లు, కన్జ్యూమర్ ఫోరమ్స్,ట్రాన్స్పోర్ట్ డేపర్ట్మెంట్లతో సమీక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గతంలో నిర్వహించిన లోక్ అదాలత్ సందర్భంగా 20 వేల కేసులను పరిష్కరించడం జరిగిందని, ఈసారి అంతకుమించి 25 వేల కేసులు పరిష్కరమవుతున్నట్టు తెలిపారు. జాతీయలోక్ అదాలత్‌లను విజయవంతంగా నిర్వహించడంలో అడ్వకేట్లు, పోలీసులు అందిస్తున్న సహకారం మరువలేనిదని, వారి వల్లనే ఎక్కువ కేసులు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా కక్షిదారులు రాజీ ద్వారా వారి సమస్యలను పరిష్కరించుకోవాలని, అప్పుడే ఎక్కువ కేసులు పరిష్కారం అవుతాయని అన్నారు. 30 న నిర్వహించే లోక్ అదాలత్ లో మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, ఇతర కేసులు పరిష్కరించుకునేందుకు వీలుందని, ఇదివరకే 60 మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు పరిష్కరించడం జరిగిందని, ఈ విషయంలో ఇన్సూరెన్స్ అడ్వకేట్లు సహకరించాలని కోరారు .30వ తేదీ నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను అందరూ ఉపయోగించుకోవాలని ,లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యే కేసులకు అప్పీల్ అనేది ఉండదని ,అంతేకాక కోర్ట్ ఫీజు చెల్లించి ఉంటే తిరిగి తీసుకునే వెసులుబాటు లోక్ అదాలత్ కేసులకు ఉంటుందని, అందువల్ల ఇన్ని లాభాలు ఉన్నందున లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆరు గ్యారంటీలు ప్రతి సామాన్యుడికి చేరేలా కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్ :** ప్రజాపాలనలో ప్రభుత్వం అందిస్తున్న అభయహస్తం ఆరు గ్యారంటీలు ప్రతి సామాన్యుడికి చేరేలా విస్తృతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలో దౌదర్ పల్లిలోని 7, 8, 9వ వార్డులు, బీసీ కాలనీలో బీసీ హాస్టల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారాల కోసం ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. అధికారుల దగ్గర ధరఖాస్తు ఫారాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, దరఖాస్తు ఫారముతో పాటు లబ్దిదారులు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డులు జిరాక్స్ కాపీలు జతచేసి మహాలక్ష్మీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు తెల్లకాగితం పై తమ కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు రాసి దరఖాస్తు సమర్పించాలని అన్నారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు సమగ్రంగా

మిగతా 2లో

# మాటల్లోనే అభివృద్ధి.. సమస్యల్లో గ్రామాలు

## - గత పదేళ్ల నిర్లక్ష్యమే ఇన్ని సమస్యలకు కారణం

## - ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేవలం మాటల్లోనే ఉందని.. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఖిల్లా ఘనపురం మండలం సల్కేలాపురం, అప్పారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నిరుపేదలకు ఎక్కడ ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో చేపట్టిన ప్రజా పాలన , దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో గ్రామ గ్రామాన అభివృద్ధి సాధిస్తే ప్రజాపాలనలో వేలాది దరఖాస్తులు ఎందుకు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. మాయమాటలతోనే పదేళ్ల కాలం గడిపారని అభివృద్ధి పేరుతో అందిన కాడికి దోచుకుని ప్రజాధనాన్ని సొమ్ము చేసుకున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. నేడు ఇందిరా మరాజ్యం వచ్చిందని ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. దరఖాస్తులు ఇచ్చేందుకు కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని



మిగతా 2లో

## లెక్కలు బరాబర్ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేయించుకోవాల్సిన, ఖర్చుల వివరాల అకౌంట్స్ ను బాధ్యత సరి చూసుకోవాల్సిన బాధ్యత కూడా అభ్యర్థులపైనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు. జనవరి రెండవ తేదీలోగా ఎన్నికల కమిషన్కు విధిగా ఎన్నికల్లో ఖర్చు చేసిన లెక్కలను సమర్పించాలని సూచించారు. జిల్లా ఎన్నికల కమిషన్కు నిబంధనలను ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. భారత ఎన్నికల వెబ్సైట్ సాంకేతిక సమస్య లేకుండా వెబ్సైట్ సాంకేతిక సమస్యను అధిగమించి నిర్వహణ సక్రమంగా ఉండేలా కేంద్ర ఎన్నికల కమిషన్కు నివేదించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ 4 అనుబంధాలు 11 అధ్యయనాల వారీగా ఎన్నికల సందర్భంగా ఖర్చు చేసిన సమగ్ర వివరాల తోపాటు వివరాలను భారత ఎన్నికల కమిషన్ వెబ్సైట్లో నమోదు చేసి ప్రింట్ కాపీ పై అభ్యర్థుల సంతకాలు చేసి సమర్పించాలని ఆయన సూచించారు. అనుబంధాలు అధ్యయనాల వారీగా ఖర్చుల నమోదు ప్రక్రియను అభ్యర్థులకు ఆయన వివరించారు. ఈ సమావేశంలో శాసనసభ ఎన్నికల ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నూడల్ అధికారి శ్యాం బాబు, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ రామ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సహాయ ఎక్స్పెండిచర్ అధికారులు జహంగీర్, రాజశేఖర్, శ్రీనివాసులు, రవికుమార్, లైసెన్ ఆఫీసర్ మన్సూర్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థులు, అభ్యర్థుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు ప్రతి సామాన్యుడికి చేరేలా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



పరిశీలించి లబ్దిదారులకు రశీదు అందజేయాలని అన్నారు. అనంతరం చెనిగోనిపల్లి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. గ్రామ పంచాయితీ, మున్సిపల్ వార్డు అధికారుల వద్ద తగినన్ని దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహా, తాసిల్దార్ నరేందర్, ప్రత్యేక నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లోనే అభివృద్ధి.. సమస్యల్లో గ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)



సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సల్కెలాపురం సర్పంచ్ గిరమ్మ ఎంపీటీసీ మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రదీప్ రెడ్డి, నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి నరసింహారెడ్డి బాలరాజు యాదవ్ దుర్గయ్య తిరుపతిరెడ్డి గోవిందరెడ్డి, శేఖర్ రెడ్డి మల్లేష్, కురుమూర్తి, అప్పారెడ్డిపల్లి సర్పంచ్ కృష్ణవేణి, ఎంపిటిసి మల్లేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరుతడి పంటగా మినుము సాగు లాభదాయకం

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని పుటన్ దొడ్డి వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని గ్రామాలైన పుటాన్ దొడ్డి శాసనూరు మరియు కారు పాకల తదితర గ్రామాలను శుక్రవారం సందర్శించి యాసంగి పంట కాలంలో సాగు అయిన మినుము పంటను స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని అయినా. హిమబిందు తో కలిసి పుటాన్ దొడ్డి శివారులో రైతు వెంకటన్న సాగుచేసిన మినుము పంటను పరిశీలించి పంటలో వచ్చే తెగుళ్లు మరియు పంటను ఆశించే క్రిమి కీటకాల గురించి రైతులకు సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి ఆరు దాడి పంటగా సాగు చేస్తే నికర ఆదాయం పొందే అవకాశం ఉన్నదని అల్లంపూర్ డివిజన్ సహాయ సంచాలకులు ఎం సక్రియ నాయక్ రైతులకు సూచించారు ప్రస్తుతం గ్రామంలో 300 ఎకరాలలో పంట సాగు అయినట్టు మరియు ఈ యాసంగిలో వరి పంటకు బదులుగా మినుములు మరియు మొక్కజొన్న పంటను ఆరుతడి పంటలుగా సాగు చేసుకుని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చు అని రైతులకు సూచనలు చేయనైనది కావున ఈ యాసంగి సీజన్ లో వరి పంట కు బదులుగా ఇతర పంటలు సాగు చేసుకోవాలని సూచించనైనది ఈ కార్యక్రమంలో రైతు వెంకటన్న రవికుమార్ హేమ బిందు తదితరులు పాల్గొన్నారు.



# రెండవ రోజు కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీ రంగపుర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో రెండవ రోజు ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ రంగపుర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్ . ఎంపీటీసీ యాళ్లస్వామి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రజలందరికీ లబ్ధి చేకూరాలని అన్నారు. ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలు పరిష్కరించి వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికీ అందించాలని కోరారు.. కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్ నూసిత, ఏపీఎం చేతన్య,పంచాయతీ సెక్రటరీ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మరియు,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, సింగిల్విండో డైరెక్టర్ శ్రీను శ్రీరంగాపూర్ గ్రామ అధ్యక్షులు గోవింద్ సీనియర్ నాయకులు రాజేందర్ యూత్ కాంగ్రెస్ ప్రవీణ్ తాటిపాముల ఆడేం వెంకటయ్య ముఖ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభయ హస్తం గ్యారంటీలకు రెండవ రోజు స్పందన

**తిమ్మాజిపేట మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 6 గ్యారంటీలకు సంబంధించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలో వివిధ గ్రామాలలో భారీ స్పందన లభించింది గ్రామాలలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీలో వద్ద అధికారులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. రెండవ రోజు మహాలక్ష్మి దరఖాస్తులు 712, రైతు భరోసా దరఖాస్తులు 618, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు 629, గృహ జ్యోతి దరఖాస్తులు 583, చేయూత దరఖాస్తులు 181, ఇతర దరఖాస్తులు 321 వచ్చాయని ఎంపీడీవో కరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గోరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మొసలి దామోదర్ రెడ్డి అక్కడికొచ్చిన గ్రామస్తులకు ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# చదువు నేర్పిన గురువుకు మరుపురాని ఆత్మీయ సన్మానం

**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8 సంవత్సరాలుగా సేవలు అందించి, ఉపాధ్యాయ బదిలీల్లో వేరొక పాఠశాలకు బదిలీ కావడం జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు అక్షరాలను క్షుణ్ణంగా నేర్పినటువంటి ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్ విద్యార్థుల చేత తల్లిదండ్రుల చేత, కీర్తించబడి సదరు పాఠశాలను ముందుండి నడిపించిన రథసారథిగా, గ్రామ ప్రజల మన్ననలను పొంది, విద్యార్థుల ఆలనా పాలన చూసి పెంపొందించిన ఉపాధ్యాయుడిగా గుర్తించబడినారు. ఈ సందర్భంగా ఆయనను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, ఆత్మీయులు, తోటి ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ, కౌకుంట్ల సర్పంచ్ స్వప్న కిషన్ రావు,విద్యా కమిటీ ఛైర్మెన్ రాజు, పంచాయతి సెక్రటరీ చంద్ర శేకర్, ప్రాధమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు మాధురి, ఏమర్పి శ్రీను,,కేబిఆర్ గౌడ్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యా య బృందం, తదితరులు పాల్గొన్నారు.





## మర్యాదపూర్వకంగా న్యాయమూర్తిని కలిసిన అదనపు కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లాకు కొత్తగా నియామకమైన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం వనపర్తి జిల్లా న్యాయమూర్తి యం.ఆర్.సునీతను తనఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ న్యాయమూర్తికి పూల మొక్క అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాకు సంబందించిన పలు సమస్యలు చర్చించారు. అదనపు కలెక్టర్‌కు జిల్లా జడ్జి సునిత కృతజ్ఞతలు తెలిపారు.

## దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలనలో భాగంగా వేముల గ్రామపంచాయతీ దరఖాస్తుల స్వీకరణ కేంద్రమును ఆర్డీవో చంద్రకళ సందర్శించడం జరిగింది అదేవిధంగా దరఖాస్తులను సాయంత్రం వరకు స్వీకరించాలని రేషన్ కార్డు లేని వారికి ప్రత్యేకకౌంటర్‌లో దరఖాస్తులు తీసుకోమని సూచనలు చేయడం జరిగింది. వేముల గ్రామంలో 634. బీచుపల్లి గ్రామపంచాయతీలో 442 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ ఆర్ఐ సుదర్శన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొనరు.

## 6లోగా దరఖాస్తులు సమర్పించాలి

**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణ ప్రజలందరు మీ మీ వార్డులలో దరఖాస్తులు ఇవ్వలేని వారు మునిసిపల్ కార్యాలయం లో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహన్ ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మీ వార్డు పరిధిలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు ఇవ్వనివారు, మరియు మిగిలి పోయిన వారు మీ దరఖాస్తులను గద్వాల పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ లో జనవరి 6లోగా సమర్పించగలరని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్‌న్యూస్:** కేటీ దొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో రామకృష్ణ నూతన గృహప్రవేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ వెంట జోగులాంబ గద్వాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ జంబూ రామన్ గౌడ, కేటీ దొడ్డి జడ్పీటీసీ రాజశేఖర్, కేటీ దొడ్డి వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, ఎంపీటీసీ గోవిందు రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రఘు శెట్టి, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కేటీ దొడ్డి మండల అధ్యక్షులు ఉరుకుందు, నాయకులు హనుమంతు విశ్వనాథ్ రెడ్డి, తాయప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానం రద్దుకై సమరశీల పోరాటానికి సిద్ధం కండి

### - ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం - సమస్యల సుడిగుండంలో విద్యారంగం
### - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో విజేత జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఏర్పడి 54 సంవత్సరాలు అయిందని సంఘం ఏర్పడినప్పుడు నుంచి నిరంతరం విద్యారంగా సమస్యల పైన సమరసిర పోరాటాలు నిర్వహించిందని ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్ర నగరంలో ఏర్పడి స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజమైన లక్ష్యాలతో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అనేకమంది స్వతంత్ర సమరయోధుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుందని అధ్యయనం పోరాటం నినాదాలు ఎంచుకొని నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిందన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యనంతా కూడా ప్రైవేటీకరణ కార్పొరేట్కరణ కాషాయకరణ చేస్తుందని పేదలకు విద్య అందరి ద్రాక్ష లాగా తయారుచేసిందని ఆయన అన్నారు విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం ఎస్ఎఫ్ఐ చేసే సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్ నాయకులు ఉదయ్ కిరణ్ రాజు శివ నాగరాజు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

### - డి.యస్.పి కే.సత్యనారాయణ



**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కే.సత్యనారాయణ మక్తల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని జిల్లా యస్.పి దృష్టికి తీసుకెళ్లి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డి.యస్.పి మాట్లాడుతూ విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మరియు ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ మరియు సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. దొంగతనాలు నివారించేందుకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేసి ముమ్మరంగా గస్తి నిర్వహించాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, విపిఓ పోలీస్ ఆఫీసర్ సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిసిటిఎన్ఎస్ (క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్%డ% సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తులను మరియు యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. సాంకేతికపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని. 30 వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించుకునేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ రామ్ లాల్ యస్.ఐ.పర్వతాలు, పోలీస్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకలకు నిబంధనలును పాటించాలి

### - నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - ఎస్సై సి కురుమయ్య



**నర్వ మేజర్ న్యూస్ :** పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా పట్టుబడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సి కురుమయ్య తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం తన మండల పోలీస్ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సి కురుమయ్య మాట్లాడుతూ...నూతన సంవత్సర వేడుకల సెలబ్రేషన్ చేసుకునే ప్రతి ఒక్కరు పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపరాదని, అదేవిధంగా 18 సంవత్సరాలలోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని తెలియజేశారు. మైనర్లు వద్ద ద్విచక్ర వాహనాలు చూసినట్లయితే ఆ ద్విచక్ర వాహనాలను పోలీసు నిబంధన ప్రకారం పోలీస్ స్టేషన్ కు తరలిస్తామని, ఆపై భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని ద్విచక్ర వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా న్యూ ఇయర్ సెలబ్రేషన్ జరుపుకునే ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మాత్రమే కేక్ కటింగ్ చేసుకొని సెలబ్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఆకతాయిలు ఎవరైనా రోడ్లపై కేక్ కటింగ్ లు చేసి పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా బైక్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి వరకు డీజే బాక్సులు పెట్టి విపరీతంగా సౌండ్ పెట్టిన వారి పై కేసులు పెట్టి డీజే బాక్సులు పోలీస్ స్టేషన్ కు తరలిస్తారని తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై తెలియజేశారు.

**CHANGE OF NAME**

I, Abdul Wahab S/o Mahboob Pasha, R/o H.No: 1-64, Isrampally Village, Devarakadra Mandal, Mahabubnagar Dist. T.S., My daughter's name in her passport No B8202822 recorded incorrectly recorded as INAAYA. Her actual and correct name as per Birth certificate is INAAYA FARHEEN

## జిల్లాలో ఇప్పటివరకు కరోనా కేసులు లేవు

### - అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కరోనా టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయి
### - సిజనల్ వ్యాదులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంది
### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుదాకర్ లాల్

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లాలో కరోనా వైరస్ పట్ల అప్రమత్తంగానే ఉన్నట్లు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ తెలిపారు జిల్లాలోని అన్ని పీహెచ్సీ లలో రాపిడ్ టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని జలుబు దగ్గు తదితర లక్షణాలు ఎక్కువగా ఉన్నవారు పరీక్షలు చేయించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు మరోవైపు జలుబు దగ్గు లక్షణాలు ఉన్నవారు మాస్కులను ధరించి సెల్ఫ్ ఐసోలేషన్లో ఉండాలని మరీ ఎక్కువ అనిపిస్తే వెంటనే కరోనా పరీక్షలు చేయించుకుని దానికి తగ్గట్టుగా చికిత్స తీసుకోవాలని కోరారు జిల్లా వ్యాప్తంగా కరోనాకిట్ల కొరత ఏమీ లేదని తెలిపారు ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ కరోనా కేసులు లేవని తెలిపారు పబ్లిక్ ప్లేస్ లలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు.

## ప్రజాపరిపాలనను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా



**పాలమూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ ఎం. సాయిబాబా శుక్రవారం స్థానిక 33 వ వార్డు మున్సిపల్ పరిధిలోని టీ డీ గుట్ట జరిగిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో పాల్గొని పరశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారంటీ లపై ప్రజలను అడిగి తెలుసుకుని సందేహాలను విని పరిష్కారం మార్గాన్ని చెప్పారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపల్ అధికారులను కోరారు. కార్యక్రమంలో 33 వార్డ్ కాంగ్రెస్ నాయకులు ఖలీద్,కోట రత్నం, ఖాన్‌సబ్, నర్సింలు, రాఘవేందర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పిటిసి కేవీయన్ రెడ్డి



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరచనున్న అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను ప్రజల నుండి ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అధికారులు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వెలమల%శ్రీ%పల్లి దిండి చింతపల్లి సర్వారెడ్డిపల్లి తండా ఉప్పల్ పహాడ్ గ్రామాలలో అధికారులు దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు . ఈ సందర్భంగా మండల జడ్పిటిసి కేవీఎన్ రెడ్డి ప్రజాపాలన నిర్వహిస్తున్న గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియలో స్వయంగా పాల్గొంటూ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి తహసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంపీ ఓ కృష్ణ ఏపిఎం చంద్రయ్య సర్పంచులు లింగమ్మ లింగయ్య బుజ్జి సూర్య నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు నాయకులు వేమారెడ్డి జనార్ధన్ విష్ణుమూర్తితదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో సర్పంచ్ మృతి



**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని సంగబండ గ్రామానికి చెందిన సర్పంచ్ రాజు అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సమక్షంలో గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై కార్యక్రమానంతరం ఇంటికి తిరుగు ప్రయాణంలో అకస్మాత్తుగా చాతిలో నొప్పి రావడంతో సర్పంచ్ రాజు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడని స్థానికులు అన్నారు. అనంతరం మఖ్తల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

# అల్లంపూర్ మున్సిపాలిటీలో రెండవ రోజు 669 దరఖాస్తులు

### - గ్రామాలలో 579 దరఖాస్తులు




**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టారు. అందులో భాగంగా రెండవ రోజు అల్లంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అధ్యక్షతనలో 7, 8వ వార్డులోని ఏర్పాటుచేసిన ప్రజాపాలనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలను పేద ప్రజలకు మంచి పథకాలను అమలు చేయడం జరిగిందని ఏ ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని వదులుకోకుండా ప్రతి కుటుంబంలో వారి వారికి కావలసిన పథకాలను ఎంపిక చేసుకొని మీ యొక్క వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ప్రజల స్పందించిన దరఖాస్తులను స్పష్టంగా దరఖాస్తు చేసుకొని వాటికి సంబంధించిన కాగితాలను అధికారులకు అందజేయాలని కోరారు. వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ప్రజలు పెద్ద ఎత్తున ఆరు గ్యారెంటీ లకు సంబంధించిన పథకాలకు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు. ఈ ప్రజా పాలనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఏడవ వార్డులో 325 దరఖాస్తులు మరియు ఇతరులు 22 దరఖాస్తులు చేసుకోవడం జరిగింది అలాగే 8వ వార్డులోని 310 దరఖాస్తులు చేసుకోగా మరియు ఇతరులు 12 దరఖాస్తులు ఆరోగ్యం పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. రెండవ రోజు 7 8 వార్డులలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో ప్రజలు పెద్ద ఎత్తున తమ దరఖాస్తులను వారి సమస్యలపై అధికారులకు అందజేయడం జరిగిందని మున్సిపల్ వైస్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం కల్పించిన మంచి అవకాశాన్ని అర్హులైన పేద ప్రజలు ఎవరు వదులుకోవద్దని మీ యొక్క కాలనీలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనను ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఉపయోగించుకోవాలని అన్నారు. వచ్చేనెల ఆరవ తేదీ వరకు చివరి అవకాశం ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారని కానీ చివరి తేదీ అంటూ ఏమీ లేదని జనవరి ఆరవ తేదీ తర్వాత కూడా సంబంధిత వార్డులలో ఏర్పాటుచేసిన వార్డు ఆఫీసర్ కు లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ షకీనాబీ, 8వ వార్డు కౌన్సిలర్ సరోజమ్మ, పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి,, దేవరాజు ,పెద్దముక్తార్, జూనియర్ అసిస్టెంట్ అహ్మద్ షరీఫ్, నారాయణ ,మద్దిలేటి, రామాంజనేయులు ,రమేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. గ్రామాలలో 579 దరఖాస్తులు వచ్చాయి... ఎంపీడీవో గోవిందరావు.... రెండవ రోజు ప్రజా పాలనలో భాగంగా నాలుగు గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా మొత్తం 579 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో గోవిందరావు తెలిపారు. ఉట్కూరు గ్రామంలో 156 దరఖాస్తులు ఇతరులు 51 కోనేరు గ్రామంలో 295 దరఖాస్తులు ఇతరులు 68 దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కొరకు ఆరోగ్యారెంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని ఆ పథకాలకు రెండవ రోజు పెద్ద ఎత్తున స్పందన వచ్చిందన్నారు. గ్రామాలలో ప్రధానంగా మహిళలు పెద్ద ఎత్తున పేద ప్రజలు తమ అవసరాలకు ఉపయోగపడే పథకాలను ఎంపిక చేసుకొని దరఖాస్తులను చేసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నేతలు






**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కు చెందిన బీజేపీ నేతలు బీ.కృష్ణ, ఆయన సతీమణి రమాదేవి,బొడ్డు పల్లి పరశురాం,ఆయన భార్య పద్మమ్మ లు శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వనపర్తి జిల్లాలో దాదాపు 35 సంవత్సరాలుగా బీజేపీ పార్టీకి అంకిత భావంతో పనిచేసి అంచలంచలుగా ఎదిగి రాష్ట్రస్థాయి బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా, రెండు పర్యాయాలుగా మున్సిపాలిటీ కౌన్సిలర్ గా, మున్సిపల్ ఉపాధ్యక్షులుగా బి.కృష్ణ పనిచేశారు.ఆయన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయన సతీమణి బి.రమాదేవి రెండు పర్యాయాలుగా 2వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ గా గెలిచారు. అదే విధంగా బొడ్డుపల్లి పరశురాం పట్టణ బీజేపీ అధ్యక్షులు గా, జిల్లా కార్యదర్శి గా పని చేశారు. అంతే కాకుండా బీజేపీ లో వివిధ స్థాయిలో బాధ్యతలు తీసుకుని పనిచేశారు. ఆయన సతీమణి పద్మమ్మ బిజెపి కౌన్సిలర్ గా కొనసాగుచు న్నారు. గాంధీభవన్ లో టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు టి కుమార్ రావు మాజీ మంత్రి సమక్షంలో టిపిసిసి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో బీ.కృష్ణ, పరశురాం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వీరి చేరిక పట్ల జిల్లా బీజేపీ , కాంగ్రెస్ పార్టీ లో చర్చనీయంగా మారింది. తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత నవంబరు 30 వరకే కాంగ్రెస్ పార్టీ లో పని చేసిన నాయకుల,కార్యకర్తలకు గౌరవం,గుర్తింపు,పదవులు దక్కుతాయని విజయోత్సవ ర్యాలీ లో చెప్పారు. అందుకు విరుద్ధంగా మాజీ మాజీమంత్రి డాక్టర్ చిన్నారెడ్డి చేరికలకు తెరలేపడటంతో కాంగ్రెస్ పార్టీ లో రెండు వర్గాల మధ్య భిన్నమైన చర్చ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, దాసరాజుల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలపై సమీక్ష



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తొలిమెట్టు మరియు ఉన్నతి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం ఈరోజు గోపాల్పేట మండల కేంద్రం లోని ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతులకు తొలిమెట్టు కార్యక్రమం వల్ల విద్యార్థులకు తెలుగు ఆంగ్ల భాషలలో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్చుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. అందువల్ల ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థులకు కనీస సామర్థ్యాల అభివృద్ధికి తొలి మెట్టు కార్యక్రమం పూర్తిస్థాయిలో విద్యార్థులకు అమలు చేసేలా సమీక్షించాలన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు అభ్యాస దీపికలు పీరియడ్ ప్లాన్స్ సమాంతరంగా కొనసాగించేలా చూడాలన్నారు. ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉన్నతి కార్యక్రమం కూడా విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసే విధంగా మరియు వారి గుణాత్మక మార్పుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశం గోపాల్పేట్ మరియు రేవల్లి తొలి మెట్టు నోడల్ అధికారులు రమాకాంత్ గారు, ప్రభాకర్ గారు, రాజశేఖర్ గారు ప్రధానోపాధ్యాయులతో వారి వారి పాఠశాలలో ఏ విధంగా అమలవుతుందో సమీక్షించారు. వీటితోపాటు రోజువారీగా విద్యార్థుల ముఖహాజరుప్రతి విద్యార్థికి తప్పనిసరిగా తీసుకోవాలని, విద్యాశాఖలో ఎప్పటికప్పుడు నిర్వహించే కార్యక్రమాలు సజావుగా నిర్వహించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండించాలని, ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని తదితర అంశాలు చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఆర్‌పిలు చంద్రశేఖర్,రమేష్, నిర్మల,ఆపరేటర్ శ్రీనాథ్ లు పాల్గొన్నారు.

# పీఏసీస్ అధ్యక్షులు గూళ్ళ నర్సిములును సన్మానించిన మాజీ సర్పంచ్ దుప్పటి గట్టు వెంకటయ్య



**మద్దూరు మేజర్‌న్యూస్:** శుక్రవారం మండలంలోని నూతనంగా ఎన్నుకోబడిన పిఎసిస్ అధ్యక్షులు గూళ్ళ నర్సిములును కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుప్పటి గట్టు మాజీ సర్పంచ్ వెంకటయ్య శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో దుప్పటి గట్టు మాజీ ఉప సర్పంచ్ హనుమంతు, రఘు కొత్తపల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# చాలా ఏళ్లుగా పేరుకుపోయిన ఆస్తి బకాయిని వసూలు చేయించిన మున్సిపల్ మేనేజర్



**అయిజ మేజర్‌న్యూస్:** జోగు లాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు అయినా శ్రీసాయి జిన్నింగ్ అండ్ ప్రాసెసింగ్ యూనిట్ సంబంధించిన ఆస్తి బకాయి చాలా ఏళ్లుగా కట్ట కుండా ఉండిపోయారు అట్టిబకాయిపై వ్యాపారస్తులతో మాట్లాడి 26,004/- రూపాయలను మున్సిపల్ మేనేజర్ రాజేష్ కుమార్ వసూలు చేయించడం జరిగినది. మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ చెల్లించి పట్టణ అభివృద్ధికి సహాయపడాలని లేనిపక్షంలో వారిపైన చెడ్డపరమైన చర్యలు తీసుకుంటూ జరిమానా అధికంగా విధించే ప్రమాదం ఉంటుంది కాబట్టి సహకరించాలని పట్టణ ప్రజలకు తెలిపారు.

# జూలూరి రమేష్ బాబుకు విద్యాసంకల్ప అవార్డ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్ బాబుకు శుక్రవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యాసంకల్ప ఆవార్డును 108ఎ గవర్నర్ మేడిశెట్టి రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలిమిచర్ల రమేష్, ప్రవీణ్, ఇరువెంటి రమేష్, దాచేపల్లి మనోహర్, గుగ్గిళ్ళ శంకర్, కల్వకుర్తి వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూరి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# ఈనెల 31న ఎదిరెపల్లి మశమ్మ స్మారక పురస్కారం

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఈనెల 31న ఎదిరేపల్లి మశమ్మ స్మారక పురస్కారం ప్రముఖ రచయిత్రి సామాజిక ఉద్యమ కారిని డాక్టర్ వినోదిని మాదాసుకు అవార్డు ప్రదానం చేస్తున్నట్లు పురస్కార కమిటీ చైర్మన్ ఎదిరెపల్లి కాశన్న తెలిపారు. ఈనెల 31న ఆదివారం ఉదయం 11గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశపు హాల్ లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫేసర్ చింతకింది కాసీం,, అవార్డు గ్రహీత డా.వినోదిని మాదాసు హాజరవుతున్నారని కాశన్న తెలిపారు. పురస్కారానికి 20వేల నగదుతో పాటు శాలువా మెమొంటో జ్ఞాపిక అందచేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ వినోదిని, అనేక సాహితీ పక్రియలపై కవిత్వం రచనలను రచించారని తెలిపారు. దాహం నాటకం, ,వేగుచుక్క, బ్లాక్ ఇంక్ కవితా, కథా సంపుటాలు ప్రచురించారని,"నీలిమేఘాలు " కవితా సంకలనంపై కవిత్వం భాషా వస్తువు రూపం నవనీత అంశంపై పరిశోధన చేసి ప్రచురించారని, అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మం తాత్వికుల సామాజిక దృక్పథం అనే అంశాలపై పిహెచ్ డీ చేశారని తెలిపారు. డా.వినోదిని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అస్పృశ్యత నివారణ ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేస్తూ జోగిని ,సిడే,వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు కృషిచేశారని, సామాజిక తాత్విక స్త్రీవాద రచయిత్రిగా, తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ స్థానంలో ఉన్న కవయిత్రి అని కాశన్న తెలిపారు. ఈ స్మారక పురస్కార కార్యక్రమానికీ కవులు కళాకారులు ఉపాధ్యాయులు, మేదావులు బంధుమిత్రులు సామాజిక ఉద్యమ కారులు పాల్గోని విజయవంతం చేయాలి.

# నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడి పనుల పరిశీలన

## - రాజీవ్‌నగర్ కాలనినీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
## - డిసిసి అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడి నిర్మాణ స్థలాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన డిసిసి అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అనంతరం అక్కడ జరుగుతున్నటువంటి పనులను పరిశీలించి అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం కొరకై తన వంతు సహకారంగా పది లక్షల రూపాయలను గుడికి విరాళంగా ప్రకటించారు అదే విధంగా అచ్చంపేట రాజీవ్ నగర్ కాలనీలో ఉదయం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే రాజీవ్ నగర్ కాలనీ ఏర్పాటు చేసి ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి వారందరికీ ప్లాట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది దివంగత నేత రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రాజు పళ్ళబాట కార్యక్రమానికి వచ్చినప్పుడు అప్పుడు ఎమ్మెల్యేగా ఉండి ఈ ప్రాంత ప్రజలకు స్థానికంగా నివాసం ఏర్పాటు చేసుకోవడానికి ప్లాట్లు పంపిణీ చెయ్యడం జరిగిందని వచ్చే రెండు సంవత్సరాల్లో రాజీవ్ నగర్ కాలనీలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజీవ్ నగర్ కాలనీ పూర్తిగా విస్మరించింది ఏమాత్రం అభివృద్ధి చెందకుండా చేశారు అని విమర్శించారు కార్యక్రమంలో అడ్వకేట్ రాజేందర్. గౌరీ శంకర్. రామనాథం. కటకం రఘు. కాశన్న యాదవ్. మంత్రియా నాయక్. అయ్యప్ప స్వాములు. స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాజీవ్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి క్రీడల్లో రాణించాలి : విశ్రాంత పీఈటి బి.గోపాలం



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు యం.శ్రీనివాసులు, సిహెచ్ .ఐలయ్య ఆదేశాల మేరకు ఈ నెల 29 న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సీనియర్స్ మహిళల ,పురుషుల షూటింగ్ బాల్ ఎంపికలు మరియు జూనియర్స్ బాలబాలికల షూటింగ్ బాల్ ఎంపికలను నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలలో ముఖ్య అతిథిగా జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు తాన్ సింగ్ విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని జిల్లా స్థాయి ఎంపికలను ప్రారంభించారు .ఈ ఎంపికలలో జిల్లా నలుమూలల నుండి 150 మంది బాలబాలికలు, పురుషులు ,మహిళలు పాల్గొన్నారు .ఈ ఎంపికలలో క్రీడా నైపుణ్యతను ,క్రీడా ప్రతిభను చాటిన క్రీడాకారులను ఎంపిక చేసి, ఈనెల 31న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరుగు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలకు పంపుతామని, రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఈ ఎంపికలలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, కార్యదర్శి బి. గోపాలం , కళాశాల ప్రిన్సిపల్ మురళీధర్ ఆచారి ,కార్యవర్గ సభ్యులు సి .అమ్రేష్ యస్. రమేష్ కుమార్ ,దామోదర్, ఎల్లాగౌడ్, రవికుమార్ ,స్వప్న, 150 మంది క్రీడాకారులు , క్రీడాకారిణులు పాల్గొన్నారు.

# మాంటిస్సోరిలో ఘనంగా వింటర్ ఫెస్ట్ వేడుకలు ప్రారంభం








**అలంపూర్ మేజర్‌న్యూస్:** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో వింటర్ ఫెస్ట్ వేడుకలు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రారంభించాము.ఇందులో భాగంగా మొదటి రోజు కటన్ రైజర్, రెండవ రోజు ఇంగ్లీష్ నైట్, మూడవరోజు ఫన్ గేమ్స్ మ్యాజిక్ షో, నాలుగవ రోజు కొత్త సంవత్సరం వేడుకలు పేరుతో వింటర్ ఫస్ట్ వేడుకలు ప్రారంభించబడ్డాయి. ఈరోజు కార్యక్రము కటన్ రైజర్ ను ప్రిన్సిపల్ శ్రీమతి పి .నాగలక్ష్మి గారు,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని స్వాగతం పలుకుతూ చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకున్నది. ఈ వేడుకలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు అనేక వినోదాత్మక, సాంస్కృతిక ,,ఆధునిక నృత్యాలు ఎంతో కమనీయంగా ప్రదర్శించారు. ఈ వేడుకలో సీనియర్ విద్యార్థులు చేసిన పిరమిడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి. నాగలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతిక విలువలతో పాటు,ఆధునికతను కూడా స్వీకరించాలని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి రవి ప్రకాశ్ మాట్లాడుతూ నృత్యాలలో చక్కని ప్రదర్శన కనపరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతం చేసిన విద్యార్థులను ,ఉపాధ్యాయులను డైరెక్టర్ కె.యన్.వి. రవి ప్రకాశ్ గారు, ప్రధానోపాధ్యాయురాలు పి నాగలక్ష్మి అభినందించారు.ఈ కార్యక్రమం జాతీయ గీతాలాపనతో ముగిసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయి : కౌన్సిలర్ ఎజాస్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని కౌన్సిలర్ ఎజాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని 17వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు, 17వ వార్డులోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకొండి



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం లో భాగంగా ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ యశోదమ్మ , తహసీల్దార్ దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముడుమాల్ 768, హిందూపూర్ 672, తంగిడిగి 319 ,చేగుంట 418 గ్రామల ప్రజా పాలనా కార్యక్రమంలో ఆయ గ్రామల దరఖాస్తుదారుల నుండి దాదాపు 2,177 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏపీ డిఆర్డిఏ అంజయ్య, మండల తహసీల్దార్ దయాకర్ రెడ్డి, సినియార్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి,ఎంపిడిఓ యశోదమ్మ, ఎంపిపి రామన్న, సర్పంచ్ వై.శివప్ప, ఏఓ సుదర్శన్ గౌడ్,పంచాయతీ కార్యదర్శులు, వీరేంద్ర పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమం

**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నేడు అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్( ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం) లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కార్యాలయ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్వయంగా హాజరై వినతులు స్వీకరిస్తారు అని అదే విధంగా నియోజక వర్గంలోని ప్రజా ప్రతినిదులు అధికారులు సిబ్బంది పాల్గొంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్య తో స్వయంగా సమస్యను చెప్పి పరిష్కరించుకోవచ్చు అని ఈ అవకాశాన్ని నియోజక వర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## న్యాయవాదుల నిరసన



**పాలమూరు మేజర్ న్యూస్ :** న్యాయవాదులకు రక్షణ కల్పించాలని గురువారం న్యాయవాది సోమిరెడ్డి లక్ష్మారెడ్డి పై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం న్యాయవాదులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. జిల్లా కోర్టులో ఉదయం విధులను బహిష్కరించి తెలంగాణ చివరస్త వరకు భారీ ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మీడియా సెల్ ఇంచార్జ్ కృష్ణ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి జన్‌మన్ ద్వారా..

# చెంచు పెంటల జీవనోపాధికి ప్రణాళికలు సిద్ధం

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయా అభియాన్ కరదీపిక ఆవిష్కరణ
- కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలోని చెంచుల జీవనోపాదులు మెరుగు పరిచేందుకు పిఎమ్ జన్జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పిఎమ్ %--% జన్ మన్) పథకం ద్వారా లబ్ధి చేకూరించేలా చెంచుల సుస్థిరమైన జీవనస్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ తో కలిసి చెంచుపెంటల స్థితిగతులు, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ద్వారా గృహాలు మరియు నివాసాలను సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం మరియు పోషణకు మెరుగైన ప్రాప్యత, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాల 11 అంశాలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా చెంచులకు సుస్థిర గృహాలు పరిశుద్ధమైన త్రాగునీరు విద్య ఆరోగ్యం పోషకాహారం రోడ్లు టెలికం కనెక్టివిటీ లాంటి 11 అంశాలను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వసతులను కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి చెంచు చెంచు కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు ఉండేలా చూడాలన్నారు.గిరిజన చెంచు ప్రజలు అటవీ ప్రాంతాలలోని కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కమ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలువంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించి భారత ప్రభుత్వానికి నివేదికలను అందించే ప్రణాళికలపై ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వశాఖల పరిధిలోగల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందన్నారు. అందులోపిఎంజిఎస్‌వై, పిఎంజిఎవై, జల్ జీవన్ మిషన్ తదితరాలన్నిటినీ మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలు చేసేలా ప్రణాళికలను రూపొందించి అందజేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు 'పిఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, వంశపారంపర్య రోగనిరోధక టీకాలు, పిఎం సురక్షిత మాతృత్వ యోజన, పిఎం మాతృ వందన యోజన, పిఎం పోషణ్, పిఎం జన్ ధన్ యోజన తదితరాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు చెంచు పెంటల్లో నివసించే చెంచు గృహాల సమగ్ర సమాచార వివరాలను సేకరించిన వాటిని సమర్పించాలని సూచించారు. చెంచు ప్రజల సుస్థిర జీవనోపాదుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలను సేకరించడం పూర్తయిందని తెలిపారు. అదేవిధంగా నల్లమల అటవీ ప్రాంతంలో 20 చెంచుగుడాలు టైగర్ రిజర్వ్ జోన్ పరిధిలో ఉన్నాయని, విద్యుత్తు ఏర్పాటుకు అవకాశం లేని కారణంగా సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెంచు గృహాల నిర్మాణాలతోపాటు మంచినీటి వసతి కల్పించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ముఖ్యంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరచి చెంచుల ఆర్థిక జీవనోపాధికి ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని తెలిపారు.విద్య వైద్యం త్రాగునీరు తదితర అంశాల పట్ల పూర్తిస్థాయిని అధ్యయనం చేసి మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, అందుకు అనుగుణంగానే ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని, కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశంలో వివరించారు.కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ విద్య, వైద్యం అంగన్వాడి, విద్యుదీకరణ, మంచినీటి రహదారులు గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించి అందించాలని కోరారు. భారత ప్రభుత్వం గిరిజన ఆవాసాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు.ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహించి గిరిజన ఆవాస ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయా అభియాన్ కరదీపికను జిల్లా కలెక్టర్ చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ చెంచు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా వీసా కోఆర్డినేటర్ లలిత, జిసిసి మేనేజర్ మన్ననూర్ ఐటిడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్ డిపిఎం లక్ష్మయ్య, అరుణ దేవి, ఏపిడి చంద్రశేఖర్, డిపిఎంలు వెంకటేష్, సుధాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకొండి



**కృష్ణ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం లో భాగంగా ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ యశోదమ్మ , తహసీల్దార్ దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని ముడుమాల్ 768, హిందూపూర్ 672, తంగిడిగి 319 ,చేగుంట 418 గ్రామల ప్రజా పాలనా కార్యక్రమంలో ఆయ గ్రామల దరఖాస్తుదారుల నుండి దాదాపు 2,177 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. నేడు ఆల్లంపల్లి, ఖాన్ దొడ్డి, అయినాపూర్, కృష్ణ, గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం ఉంటుంది కావున ఆ గ్రామాల ప్రజలందరి దరఖాస్తు చేసుకోవడానికి సంబంధించిన అభయహస్తం అప్లికేషన్ ఫారంతో పాటు తదితర జిరాక్సు కాపీలను జత చేసి అదికారులు ఇవ్వాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏపీ డిఆర్డిఏ అంజయ్య ,మండల తహసీల్దార్ దయాకర్ రెడ్డి , సినియార్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి,ఎంపిడిఓ యశోదమ్మ, ఎంపిపి రామన్న, సర్పంచ్ వై.శివప్ప,ఏఓ సుదర్శన్ గౌడ్,పంచాయతీ కార్యదర్శులు,వీరేంద్ర పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు : అదనపు కలెక్టర్ సంచిత్ గాంగవర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తు లు అధికారులు స్వీకరిస్తారని ప్రజలకు అదనపు కలెక్టర్ సంచిత గంగ వర్ తెలిపారు ప్రజా పాలల్లో భాగంగా రెండో రోజు మండల పరిధిలోని కర్ణమయ్యకుంట తండాలో జరుగుతున్న కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ఎవరు తొందర పడవద్దా అని 6 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని దరఖాస్తు ఫారాలు కొరత ఏమీ లేదని అన్నారు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే విధంగా గ్రామాల్లో ఉదయం సాయంత్రం వేయించాలని గ్రామ కార్యదర్శులకు ఆదేశించారు.

## డాక్టరేట్ పొందిన యాసిన్ బిని సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ దంపతులు



**ఐజ మేజర్‌న్యూస్:** అయిజ పట్టణ నిరుపేద కుటుంబానికి చెంది పట్టణంలోనే మొట్టమొదటి పిహెచ్ డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించిన మహిళగా రికార్డు పొందిన యాసిన్ బీని అయిజసింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ మేరమ్మ దంపతులు శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. అనంతరం దీనికంత పరోక్షంగా అండగా నిలిచిన ఆమె తల్లి మాసంబిని , డాక్టరేట్ సాధించిన యాసిన్‌బిని శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ యాస్మిన్ బి తన పట్టుదలతో ఉన్నత స్థానం సాధించి జాస్మిన్ గా విద్యా పరిమళాలు వెదజల్లుతున్నదని అన్నారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదివి దూరవిద్య ద్వారాహిందీ లో ఇంటర్, డిగ్రీ, ఫీజీలు చేసి 2017 సంవత్సరంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోనే మూడవ ర్యాంకు సాధించి గద్వాల పట్టణంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయురాలుగా స్థిరపడిందని వారు కొనియాడారు. అంతటితో సంతృప్తి చెందని యాసిన్ బి 2018 సంవత్సరంలో డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి మేహ్రూ నిషా పర్వేజ్ కత్యూ శైలి అనే అంశంపై పరిశోధనలు చేసి 2023 సంవత్సరం డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. ఈమె చేసిన ఈ కృషి నిరుపేద విద్యార్థి, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. పేదవారైనా కుటుంబ సభ్యులు నిరుద్యోగి గా ఉన్న భర్త సహకారంతోనే తాను ఈ విజయాన్ని సాధించిందని చెప్పడం ఆమె అవునత్యాన్ని గుర్తు చేసిందని వారు పేర్కొన్నారు.

## బాధ్యత కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 21 వ వార్డు నందిమల్ల గడ్డకు చెందిన గోకం చిన్న బాలయ్య శుక్రవారంమరణించారు. ఆ వార్డు కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా, మరణించిన కుటుంబానికి దాహన సంస్కారాలకు ఎమ్మెల్యే రూ: 5వేల ఆర్థిక సాయం చేశారు. వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ లు బాధ్యత కుటుంబానికి రూ: 5వేలుఅందజేశారు. వీరితో పాటు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, వనపర్తి పట్టణ ఓబీసీ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, బాలస్వామి, బాలకృష్ణ, యాది, బుడ్డన్నా, ఆదిత్య, శశాంక్ ,సూరి మరణించిన గోకం చిన్న బాలయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కంట్రోల్ బియ్యం దందాకు అడ్డా కేరాఫ్ మద్దూరు

### - గల్లీ గల్లికి ఓ దందా వ్యాపారం - చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న సదరు అధికారులు

### - మద్దూర్‌లో 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మండల కేంద్రంలో అక్రమ బియ్యం దందా కు మారుపేరు అని చెప్పవచ్చు ముఖ్యంగా ఇక్కడ ప్రతి చిన్న వ్యాపారితో మొదలుకొని పెద్ద మొత్తంలో బియ్యం వ్యాపారం కొనసాగుతుంది ఎన్నో మార్లు ఈ అక్రమ బియ్యం వ్యాపారులపై గతంలో ఎన్నో కేసులు కూడా నమోదు చేశారు అయిన ఈ దందా అలానే కొనసాగుతుంది మద్దూరు కేంద్రంలో ఓ కీలక నాయకుడు ఈ బియ్యం దందాకు డాన్ గా వ్యవహరిస్తున్నడు ఇయనకు ఓ రెండు రైసు మిల్లులు కూడా ఉన్నాయి ఇతడే అన్ని తానై ఈ బియ్యం వ్యాపారం నడుపుతున్నడు ఇయనకు మద్దూరు నుండి కూత వేటు దూరంలో ఉన్న గుర్మిట్ కల్ కర్ణటక రాష్ట్రం లో ఓ పెద్ద వ్యాపరితో సంబంధాలు ఉన్నాయి, ఇక్కడ కిలో బియ్యం 10 రూపాయలు తో కొని అక్కడ 28 రూపాయలుగా అమ్మడం జరుగుతుంది ఈ వ్యాపారి అక్రమ వ్యాపారంలో దిట్ట అని పేరు సంపాదించుకున్నాడు, ఎది ఏమైనా రేషన్ బియ్యం పక్కదారి పై కఠిన చర్యలు తీసుకొని అది ప్రజలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత సంబధిత అధికారులపై ఉంది, శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మద్దూర్ టౌన్‌లో చంద్రశేఖర్ బస్వరాజ్ కిరణం లో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 40 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పటూకొని పోలీసు స్టేషన్ లో అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ అక్రమంగా పీడీఎస్ రైస్ నిల్వ ఉంచినందున, డిటి గారి పంచనామా అనంతరం చంద్రశేఖర్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కట్టిన చర్యలు: ఎస్ఐ శ్రీ దేవి






జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ శ్రీ దేవి మాట్లాడుతూ.స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే అమ్మాయిల ని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీం పోలీసులు బాలరాజు, సమిన, లయక్ ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించిన అధికారులు





**మద్దూరు మేజర్ న్యూస్ :** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొత్తపల్లి మండలంలోని నిడ్జింత గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల దగ్గర అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. అలాగే నిడ్జింత గ్రామపంచాయతీలో ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు పడకుండా దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ లావణ్య రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఒకే రోజుతో కాకుండా జనవరి 6 తారీకు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రజలు ఆందోళన చెందే అవసరం లేదని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ విధానాన్ని అదికారులు, కాంగ్రెస్ నాయకులు క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ బాలు. డిజనర్ధన్, కే అశోక్ గౌడ్ పురుషోత్తం నందు, మోహన్, జి శ్రీనివాస్ రెడ్డి, కాశీ, కల్యాణ్, అంజీలయ్య, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తు ఫారాలకు కొరత లేదు

### - జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజా పాలన దరఖాస్తు ఫారాలకు వనపర్తి జిల్లాలో ఎలాంటి కొరత లేదని ప్రజలు బయట జీరాక్స్ తీయించుకోవాల్సిన అవసరం లేదని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. ప్రజాపాలన రెండవ రోజైన శుక్రవారం అదనపు కలెక్టర్ గోపాల్ పేట మండలం కర్ణమయ్య కుంట, కొత్తకోట మున్సిపాలిటీలో ని 3,11,12 వార్డులలో పర్యటించి ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించారు. దరఖాస్తుల స్వీకరణ జిల్లాలో సాఫీగా జరుగుతుండటం పై అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులకు కొరత లేదని, 50 వేల దరఖాస్తు ఫారాలకు ఆర్డర్ ఇచ్చినందున ఆందోళన అవసరం లేదన్నారు. ఉదయం గంటసేపు కొన్ని సెంటర్లల్లో ఫారాలు లేవని తమ దృష్టికి వచ్చిందని అయితే వెంటనే సంబధిత కేంద్రాలకు సరిపడినన్ని దరఖాస్తు ఫారాలు పంపించడం జరిగిందన్నారు. ప్రజలు ఎవరు జిరాక్స్ తీయించుకోవాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. అయితే ఒక కుటుంబం నుండి ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవాలని, అనవసరంగా ఎక్కువ దరఖాస్తు ఫారాలు ఇంటికి తీసుకువెళ్ళి పెట్టుకోవద్దని తెలియజేశారు. సెలవు దినాల్లో తప్ప జనవరి 6వ తేదీ వరకు అభయ హస్తం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించటం, అర్హులైన ప్రతి ఒక లబ్దిదారులు దరఖాస్తు చేసుకునే విధంగా గ్రామాల్లో ఉదయం, సాయంత్రం చప్పుడు చేయించి టామ్ టామ్ చేయించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు.

## కర్ని పీహెచ్‌సీని పరిశీలించిన సెంట్రల్ టీమ్

### - పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీఎంహెచ్ వో సౌభాగ్య లక్ష్మి



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మఖ్తల్ మండలపరిధిలోని కర్ని పీహెచ్ సీ ని సెంట్రల్ టీమ్ పరిశీలించింది. నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్ కమిటీకి చెందిన డాక్టర్ జ్ఞాన రంజన్, డాక్టర్ శివ కుమార్ కర్ని పీహెచ్ సీ లో అందుతున్న సదుపాయాలపై పరిశీలించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీఎంహెచ్ వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి హాజరయ్యారు. ప్రజలకు ఎలాంటి సదుపాయాలు అందుతున్నాయి, మందుల లభ్యత, వైద్యుల పర్యవేక్షణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పీహెచ్ సీ లను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు సాయిరాం, రాఘవేంద్ర, మెడికల్ ఆఫీసర్ కేశవ్, డాక్టర్ వినోద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఆరు గ్యారెంటీలను అందజేస్తాం

### - పారదర్శకంగా కాంగ్రెస్ ప్రజా పాలన - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ







**లింగాల, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీని బ్రహ్మరథం పట్టిన అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి అధికారులకు ఆరు గ్యారెంటీలను అందజేయడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం లింగాల గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ప్రజల వద్దకే పాలనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చి అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలను అందించడానికి ప్రజా పాలన కార్యక్రమం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన ద్వారా పేదరికం నిర్మూలించి ఆర్థిక స్వలాంభన సాధించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ఎన్నికల మేనిఫెస్టో కనబరిచిన ఆరు గ్యారెంటీ ల అమలు దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్యశ్రీ కింద ఐదు లక్షల పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మిగిలిన ఐదు గ్యారంటీల పథకాల లబ్ధిదారుల కోసం ఒకే దరఖాస్తు ఫామ్ లో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత కోసం దరఖాస్తులను గ్రామాలలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి జనవరి 6 వరకు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా సంక్షేమ పథకాల ఫలాలను అందిస్తుందన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒక తెల్ల కాగితంపై కొత్త రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజుల్లోనే 6 క్యాలెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మండలలో తొలిసారిగా అధికారికంగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణను సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, అధికారులు సన్మానించారు.అనంతరం జిలుగుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతూ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని విమర్శించారు. ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే రికార్డ్ స్థాయిలో 50వేల ఓట్ల మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజల చేత గౌరవింపబడే వారే నిజమైన నాయకుడని ప్రజలు తనకు ఎమ్మెల్యే పోస్టు బాధ్యతగా భావించి ప్రజల కోసం అంకితభావంతో పనిచేసి గ్రామాల పురోగతికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రసన్న, ఎంపీటీసీ బలమణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, లింగాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ,మాజీ సర్పంచ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఆర్డిఓ గోపిరామ్ ,ఎంపీడీవో గీతాంజలి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నరికితే కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్

**అయిజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలోని భాస్కర్ టీ స్టాల్ దగ్గర రాత్రికి రాత్రే చెట్లు మాయం చేసిన జి.శ్రీనివాసులు కు 15000/- జరిమానా విధించిన మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్. వివరాల్లోకి వెళితే ఐజ కొత్త బస్టాండ్ సమీపంలో వ్యాపారం నిర్వహిస్తున్న జి శ్రీనివాసులు తమ వ్యాపారం కు అడ్డుగా ఉందని చెట్టును రాత్రి సమయంలో పూర్తిగా తొలగించారు. ఇట్టి విషయంపై సీరియస్ అయినా మున్సిపల్ అధికారులు చెట్టు నరికిన జి శ్రీనివాసులు తండ్రి తిమ్మయ్య వారికి 15వేల రూపాయలు పెనాల్టీ వేశారు. 15 వేల ఫైన్ గమనించిన విలేకరులు గత కమిషనర్ ఐజ చౌరస్తాలో చెట్టును నరికి వేశారని అమీలియా ఆసుపత్రి వారికి 50 వేల రూపాయలు ఫైన్ వేశారు మీరు కేవలం 15000 పైన వేశారు ఏ విధంగా తక్కువగా వేశారు అని అడగ్గా ప్రభుత్వ నియమాల ప్రకారం కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఒక చెట్టు అక్రమంగా నరికివేతకు గురైతే చెట్టు నుండి వచ్చిన కలప టన్నుకు 2500 నుండి 3000 వరకు తీసుకోవాలని జరిమానా విధించాలని మాకు గైడ్లైన్స్ ఉన్నాయని తెలిపారు. అయితే గత కమిషనర్ ఎక్కువ తక్కువగా ఫైన్లు వేసి ఆ అమౌంట్ అక్రమంగా వాడుకున్నారని ఈ విషయం తెలిసిన ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఏదేమైనా ప్రస్తుతం ఐజకు మంచి చేసే కమిషనర్ వచ్చారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా వార్షిక నేర నివేదిక 2023



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** 2023లో మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు వివిధ రంగాల్లో అద్భుతమైన పనితీరు కనబరిచారు. గత సంఘటనల ప్రకారం ఈ జిల్లా మతపరమైన సున్నితత్వం ఉన్నందున అన్ని రెక్కలు తమ రంగాలలో రాణించాయి మరియు జిల్లాలో శాంతి మరియు ప్రశాంతతను కాపాడుకోవడంలో దోహదపడ్డాయి. ప్రకృతి వైపరీత్యాలు మరియు రోజువారీ జీవితంలో ప్రజలకు సేవ చేయడంలో ఈ జిల్లా పోలీసులు ముందంజలో ఉన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో జిల్లాలోని అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ముగించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో రౌడీలు, అసాంఘిక శక్తులను గుర్తించి ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశాం. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాల్లో అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు, అదనపు చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి మద్యం, గంజాయి, డబ్బు, ఉచిత రవాణా నిరోధానికి చర్యలు తీసుకున్నాం. మేము విశ్వాసాన్ని పెంపొందించే చర్యలు తీసుకున్నాము మరియు ఉచిత మరియు నిష్పాక్షికమైన ఎన్నికలను శాంతియుతంగా ముగించడానికి మరియు వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రజలకు హామీ ఇచ్చాము. జిల్లాలో ప్రస్తుత సంవత్సరం మొత్తం నేరాల రేటు గత సంవత్సరం 2022 నేరాల రేటుతో సమానంగా 10% తక్కువగా ఉంది. (5816) కేసులు 2022 సంవత్సరంలో నమోదైన (6518) కేసులకు వ్యతిరేకంగా ప్రస్తుత సంవత్సరం 2023లో ఇప్పటివరకు నమోదయ్యాయి. క్లుప్త వివరాలు అంటే, నేరం యొక్క హెడ్ వారీ రిపోర్టింగ్ దిగువన జతచేయబడింది. ఆస్తి నేరాలను నిరోధించడం మరియు గుర్తించడం, సాధారణ ప్రజలకు సేవలను మెరుగుపరచడం, సాధారణ నేరస్థులను పట్టుకోవడం మరియు నిర్బంధించడం వంటి లక్ష్యాలను సాధించడానికి జిల్లాలోని పోలీసులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. అన్ని కేసులలో దర్యాప్తు మరియు అరెస్టులను వేగవంతం చేయండి మరియు విజయవంతమైన మరియు వేగవంతమైన నేరారోపణలను సాధించడానికి, %చీదీఔ%లు మరియు సమన్‌లను తక్షణమే అమలు చేయడం మరియు అందించడం మరియు సేవలను సమర్థవంతంగా అందించడం. కూలీ పనుల నుండి పిల్లలను రక్షించండి, మహిళలపై నేరాలను నిరోధించండి. వరదలు %ఱ% ఎన్నికల సమయంలో తమ పూర్తి షెడ్యూల్‌ను విధిగా నిర్వహించి తమ విలువైన సేవలను అందించినందుకు ఈ జిల్లాలోని అధికారులు మరియు సిబ్బందికి హృదయపూర్వక సహకారం మరియు కృషికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వీరంతా తమ ధైర్యసాహసాలు, కష్టపడే గుణాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని కోరుకుంటున్నాను. జిల్లాలో పని చేస్తున్న ప్రతి ఒక్క పోలీసు అధికారి %ఱ% పురుషులు మంచి ఆరోగ్యం మరియు ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నాను మరియు వారు సమాజంలో పెరుగుతున్న డిమాండ్‌లకు అనుగుణంగా అభివృద్ధి చెందాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికట్టాలని, తద్వారా ఈ జిల్లా ప్రజలకు కూడా సేవ చేయడానికి వీలు కల్పించాలని కోరుకుంటున్నాను.

**విలేకరులు కావలెను**

**సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక**

సూర్య www.suryaa.com **లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు**

**జోగులాంబ గద్వాలజిల్లా: వడ్డేపల్లి, రాజోలీ, మానవపాడు, ఉండవెల్లి, గట్టు, కేటీదొడ్డి, ధరూర్, మల్దకల్,**
**వనపర్తి జిల్లా : వనపర్తి టౌన్, రూరల్, కొత్తకోట, పెద్దమందడి, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత**

**ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.**

**సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.**

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**